నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

బుధవారం 15 నవంబర్ 2023 | WEDNESDAY, NOVEMBER 15, 2023 | MEDAK | పేజీలు PAGES : 12



మెదక్ సీఎస్ఐ చర్చి గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన కుర్చీలు



# మెదక్‌కు గులాబీ దళపతి

## నేడు మెదక్‌లో ప్రజా ఆశీర్వాద సభ

- హాజరుకానున్న సీఎం కేసీఆర్
- ఏర్పాట్లు పూర్తి చేసిన బీఆర్ఎస్ నేతలు
- భారీ జనసమీకరణకు సన్నాహాలు
- సభను విజయవంతం చేయాలి
- మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

8

**గులాబీ దళపతి, సీఎం కేసీఆర్** బుధవారం మెదక్ పట్టణానికి రానున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్‌లో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభలో సీఎం పాల్గొంటారు. పట్టణంలోని సీఎస్ఐ చర్చి కాంపౌండ్‌లో సభాస్థలిని ఏర్పాటు చేశారు. సభకు సంబంధించి గులాబీ నేతలు భారీ ఏర్పాట్లు చేశారు. మెదక్ నియోజక వర్గంలోని ఆరు మండలాల నుంచి సుమారు 50వేల మంది సభకు హాజరు కానున్నారు. పట్టణం గులాబీమయంగా మారింది.

*–మెదక్, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ)*



మెదక్ పట్టణంలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు



## ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే తెలంగాణ సుభిక్షం

12

- దేశంలో ఎక్కడా లేనివిధంగా పథకాలు అమలు
- బీఆర్ఎస్‌కు అన్నివర్గాల మద్దతు
- నేటి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలి రావాలి
- బీఆర్ఎస్ మెదక్ అభ్యర్థి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి
- జిల్లా కేంద్రంలో ఇంటింటి ప్రచారం

# కాంగ్రెస్‌కు ఓటేస్తే అంధకారమే...

**కాంగ్రెస్‌కు ఓటేస్తే తెలంగాణ మళ్లీ అంధకారం** అవుతుందని మెదక్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్‌కు అన్నివర్గాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తున్నదని ఆమె పేర్కొన్నారు. మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలోని 6, 7, 8 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పద్మాదేవేందర్‌రెడ్డిని ఆయా వార్డుల్లోని ప్రజలంతా ఆడపడుచులా ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు సహకారంతో మెదక్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని పద్మాదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. *– మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 14*

# ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

**పేద బడుగు బలహీన వర్గాలతో** పాటు అన్నివర్గాల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్, కొత్త ప్రభాకర్‌రెడ్డి తనయుడు కొత్త పృథ్వీరెడ్డి అన్నారు. చేగుంట మండలం కర్నాల్‌పల్లి గ్రామంలో బుధవారం దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని మహిళలు బతుకమ్మలు, బోనాలు, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసీఆర్ తెలంగాణలో వ్యవసాయాన్ని పండుగ చేసి చూపించారన్నారు. రైతుబంధు, రైతు బీమాతో రైతులకు మేలు చేశారన్నారు. ఎమ్మెల్యే రఘునందన్‌రావు నియోజకవర్గంలో పైసా పనిచేయకుండా ఝూటామాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. *– చేగుంట, నవంబర్ 14*

- ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే అన్ని వర్గాలకు సమన్యాయం
- బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి గ్రామాల్లో పెద్దఎత్తున మద్దతు
- చేగుంట మండలంలో ఫరూఖ్ హుస్సేన్, కొత్త పృథ్వీరెడ్డి ప్రచారం

2



గొల్లపల్లిలో మాట్లాడుతున్న కొత్త పృథ్వీరెడ్డి, ఫరూఖ్‌హుస్సేన్

# ఓటరు స్లిప్పులు అందాలి

## స్లిప్పుల పంపిణీ పర్యవేక్షణకు నోడల్ అధికారులను నియమించాలి

3



వీసీలో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా

- పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ నిర్వహణ ఏర్పాట్లు పూర్తిచేయాలి
- సీ-విజల్ యాప్ వినియోగంపై అవగాహన కల్పించాలి
- రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్